

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

24 జులై 2025 పేజీలు : 08


అభివృద్ధి, సంక్షేమమే..
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అడుగడుగునా మంగళ హారతులతో మహిళల అపూర్వ స్వాగతం
- సూపర్ సిక్స్‌లో 80శాతం హామీలు అమలు చేసాం
- ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి
- మంత్రి లోకేష్ ప్రవేశపెట్టిన ఒన్ క్లాస్ ఒన్ టీచర్ విధానంతో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అయింది : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంపని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మైపాడు (కృష్ణాపురం) కొరుటూరు (కొలిమిట్ల పాళెం) సోమరాజుపల్లి, మొత్తలు గ్రామాలలో పర్యటించారు. స్థానిక టీడీపీ,

-మిగతా 2లో

# కార్యకర్తలు@ 50కోట్లు

- నమ్ముకున్న కార్యకర్తకు సొంత నిధి ద్వారా ఎటా 10 కోట్లు
- నా విజయానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటా
- కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటా
- ఇటు కార్యకర్తలు అటు ప్రజా సంక్షేమమే నా లక్ష్యమన్న మంత్రి
- కార్యకర్తలకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సతీమణి రమాదేవి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** పార్టీని నమ్ముకొని.. సార్వత్రిక ఎన్నికల్లో తన వెంట నడిచి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. సొంత నిధుల నుండి కార్యకర్తలకు ఏటా 10 కోట్లు లెక్కన 5 సంవత్సరాలకు 50కోట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కార్యకర్తల సంక్షేమ నిధి నుండి బుధవారం 175 మంది 45 లక్షలు రూపాయల చెక్కులను మంత్రి నారాయణ సతీమణి రమాదేవితో కలిసి గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు నగర సమగ్రాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తున్నామని, ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులు సెరవేగంగా జరుగుతున్నాయన్నారు. స్వీపింగ్ మిషన్లతోనే ఇకపై రోడ్లు శుభ్రం చేస్తామన్నారు. 28 స్వీపింగ్ మిషన్ లను కార్పొరేషన్‌కి ఇవ్వటం జరిగిందని, సిటీలో 5 వేల మందికి ఇంటిపట్టాలు ఇప్పించాలన్నదే నా లక్ష్యం అని తెలిపారు. మంచినీటి ప్రాజెక్టుకు 120 కోట్లు మంజూరు అయ్యాయని, డిసెంబర్ కల్లా సంగం బ్యారేజ్ నుంచి ప్రతీ ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు..డ్రైన్ల మరమ్మత్తులు, కొత్తడ్రైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయని, 50 కోట్లతో మేజర్ కెనాల్స్ రివిట్ మెంట్ పనులు ప్రారంభిస్తున్నామని, అభివృద్ధి పనుల్లో ఆక్రమణ దారులకు ఎవరూ ఒత్తాసు పలకొద్దని మంత్రి తెలిపారు. ఖజానా ఖాళీ అయినా అభివృద్ధి కొనసాగిస్తున్నామన్నారు. ఓపిక పడితే హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి మాట్లాడారు. మంత్రి నారాయణ మాటల మనిషి కాదని.. చేసింది చెప్పుకొనే వ్యక్తి కూడా కాదని.. అనుకున్న పని చేసి తీరుతారని మంత్రి సతీమణి రమాదేవి తెలిపారు. విమర్శలను అభివృద్ధితో తిప్పికొడతారని, ఆంధ్రకి 5 స్వచ్ఛ అవార్డులు సాధించిన ఘనత మంత్రి నారాయణ సార్కే దక్కుతుందన్నారు. నారాయణ హాస్పిటల్స్‌లో చికిత్సపై వచ్చే కార్యకర్తలకి

-మిగతా 2లో

మాఫీ చేస్తాననే హామీనే మాఫీ చేసిన ఘనుడు.. చంద్రబాబు
- మేకపాటి రాజగోపాల్ రెడ్డి

3లో..

గిరిజనులంటే అధికారులకు చిన్న చూపా !

4లో..

చేపలమార్కెట్‌లో సౌకర్యాలు మెరుగుపరచండి
- మేయర్ స్రవంతి

5లో..

'డ్రగ్ ఫ్రీ' జిల్లాగా మార్చడమే ధ్యేయంగా అవగాహన
- ఇన్‌చార్జ్ ఎస్పీ దామోధర్

8లో..

# వాడి వేడిగా సాగిన డిస్టిక్ రివ్యూ కమిటీ సమావేశం



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా అభివృద్ధి రివ్యూ కమిటీ సమావేశం వాడి వేడిగా సాగింది. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, న్యాయశాఖ మంత్రి ఎండి. ఫరూక్ చైర్మన్‌గా స్వర్ణాంధ్ర @ 2047 డిఏవిపి, పి4 ఇనిషియేటివ్, జిల్లా అభివృద్ధి రివ్యూ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. జిల్లాలో పి4 విధానంపై జిల్లా అధికారులందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 1,06,800 మంది బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని 2,84,000 మంది ఫ్యామిలీ మెంబర్స్ ఉన్నారని తదనుగుణంగా 1825 మంది మార్గదర్శకులుగా ఉంటూ 25వేల కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఇన్‌చార్జ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో తొలిత వ్యవసాయ శాఖపై సమీక్షించవలసిందిగా సూచించారు. దీనికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారి సత్య వాణి వ్యవసాయశాఖ చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. దీనిపై పలువురు ఎమ్మెల్యేలు కావ్య కృష్ణారెడ్డి, ప్రశాంతిరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తదితరులు లేవనెత్తిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లో విషయంలో రేషనలైజేషన్ ప్రక్రియ ప్రకారం చర్య చేపట్టడం జరిగిందని అవసరమైన ప్రదేశాలలో వ్యవసాయ సహాయకులను డిప్యుటేషన్ పద్ధతిలో కేటాయించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అడిగిన ప్రశ్నలకు సంబంధించి జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ కరేడు వద్ద నిర్మించ తలపెట్టిన ఇండో సోల్ కంపెనీకి సంబంధించి 4,800 ఎకరాలు మాత్రమే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, మిగతా వారి జీవనోపాధికి ఎటువంటి ఆటకం ఉండదని తెలిపారు. ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు సంబంధించి జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ జిల్లాలో యూరియా కొరత లేదని అవసరమైన మేర ఇండెంట్ పెట్టడం జరిగిందన్నారు. కొందరు రైతులు ఎక్కువ యూరియా

-మిగతా 2లో

క్యారీ బ్యాగులకు డబ్బు వసూలు చేయడం
# అన్యాయమైన చర్య

ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్రమంత్రి సమాధానం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రిటైలర్లు.. కొనుగోలుదారుల నుంచి క్యారీ బ్యాగులకు డబ్బు వసూలు చేయడం అన్యాయమైన చర్య అని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం లోక్‌సభలో ప్రస్తావించిన అంశాలపై కేంద్ర మంత్రి స్పష్టత ఇచ్చారు. రిటైలర్లు క్యారీ బ్యాగులకు డబ్బు చెల్లించమని అడగడాన్ని ప్రభుత్వం సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. డబ్బు వసూలు చేయడం అన్యాయమని జాతీయ వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ తీర్పు ఇచ్చింది వాస్తవమేనా ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు,

# వాడి వేడిగా సాగిన డిస్టిక్ రివ్యూ కమిటీ సమావేశం








*(మొదటి పేజీ తరువాయి)*

వినియోగిస్తున్నారని అలా కాకుండా అవసరం మేర యూరియాను వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా జగనన్న ఇల్లు కేటాయింపులలో కొత్తగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చుని, అర్హులందరికీ ప్రభుత్వ నిబంధన మేరకు గృహాలను కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఫరూక్ ఇరిగేషన్ శాఖపై సమీక్ష జరపాలని సూచించారు. తదనుగుణంగా ఇరిగేషన్ అధికారులు ఆ శాఖకు సంబంధించి వివరాలను కమిటీకి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశంలో సూచించినట్టు సాగు నీటిని కేటాయించడం జరిగిందన్నారు ఇప్పటివరకు 23 టీఎంసీల నీటిని వినియోగించడం జరిగింది అని తెలిపారు. రానున్న రెండు మూడు నెలలలో మరింత నీరు చేరుతుందని తెలిపారు. అనుకూల వాతావరణం దృష్ట్యా ఎస్సార్ బీసీ, కుందూరు నుండి పెన్నా నదికి నీరు చేరుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరించారు. ఇరిగేషన్ విషయమై ఎమ్మెల్యేలు లేవనెత్తిన పలు అంశాలపై మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజకవర్గానికి, ఇతర ప్రాంతాలలో చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేవిధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని కమిటీకి వివరించారు. ఉదయగిరి ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలపై అధికారులు స్పందిస్తూ సబ్ కనాల్స్ పటిష్ట పరచడం జరుగుతుందని తదనుగుణంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. సాగునీరు ఎక్కడ వృధా కాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్వేపల్లి రిజర్వాయర్‌ను పటిష్ట పరచవలసిన అవసరం ఉందని కమిటీ దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందిస్తూ సర్వేపల్లి రిజర్వాయర్ ను పటిష్టపరిచే విషయమై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అవసరమైన చోట ఓ అండ్ యమ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జలజీవిని మిషన్ హౌస్ సైట్స్ ఫర్ ఆల్ జగనన్న ఇల్లు విషయమై సరైన నిర్ణయం తీసుకొని లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హత లేని వారిపై వెరిఫికేషన్ సర్వే నిర్వహిస్తున్నామని కొత్తవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో 166 మంది హెల్పర్లు, 50 మంది అంగన్వాడీ వర్కర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 2, 3 తేదీల్లో ఆత్మకూరులో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సుమారు 60 కంపెనీలు ఎందుకు వచ్చాయని తద్వారా 1300 నుంచి 1400 వరకు అపాయింట్మెంట్ లెటర్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటిఐ, పాలిటెక్నిక్ తదితరులు ఉండవచ్చని ఈ కార్యక్రమంలో నైపుణ్యత శిక్షణాభివృద్ధి సంస్థ కూడా ఉంటుందన్నారు. సుమారుగా 200 నుంచి 300 వరకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ , నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్, శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు, కోవూరు, ఉదయగిరి, సర్వేపల్లి, కావలి, కందుకూరు శాసనసభ్యులు ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, జడ్పీ సీఈఓ మోహన్ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం




*(మొదటి పేజీ తరువాయి)*

కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లూ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సందర్భంగా పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేని పరిస్థితిని చూశానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రైతులకు ప్రయోజనం చేకూర్చే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన విషయాన్నిఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం 2,మత్స్యకార సేవలో, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ఎన్నికల సందర్భంగా చేసిన సూపర్ సిక్స్ హామీలలో 80 శాతం అమలు చేసామన్నారు.గంగపుత్రులు గతంలో 10వేలు వున్న వేట నిషేధ భృతిని కూటమి ప్రభుత్వం 20 వేలకు పెంచి వేట నిషేధ కాలంలో అందచేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఫిషరీస్ అధికారుతో మాట్లాడి అర్హులైవుండి మత్స్యకార సేవలో రాని వారిని గుర్తించి వారికి ప్రభుత్వ పరిహారం ఇప్పించేందుకు కృషి చేయాలని నాయకులను ఆదేశించారు. వారిని సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఉత్సా హంగా పాల్గొంటున్న నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా తనను అమ్మలా, అక్కలా, ఆదరించి తన విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ యిచ్చారు.ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు ఆమె వెల్లడించారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్ధానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. భావితరాల బంగారు భవిషత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు.ఒన్ క్లాస్ ఒన్ విధానం ద్వారా ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అయిందన్నారు. 15 ఆర్థిక సంఘ నిధుల ద్వారా స్థానిక సంస్థలు బలోపేతమై గ్రామీణ ప్రాంతాలలో జరుతున్న అభివృద్ధిని వివరించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక ద్వారా భవన నిర్మాణ కార్మికులకు జరుగుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రస్తావించారు. రానున్న నాలుగేళ్లలో కోవూరు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, లాంటి మౌలిక సదుపాయాలతో పాటు పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి,రావెళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, పిఎల్ రావు, చెన్నయ్య, చంద్రమోహన్ రెడ్డి, ఈదూరు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలు@ 50కోట్లు

*(మొదటి పేజీ తరువాయి)*

అండగా నిలుస్తున్నారని, వీఆర్సీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దారని, భవిష్యత్తులో మరిన్ని స్కూల్స్‌ని అదే తరహాలో ఆధునీకరించబోతున్నారని ఆమె తెలిపారు. పిల్లా, పెద్దా ఆరోగ్యం కోసం అలోచించి అడుగులు వేస్తున్నారని, పార్కులను ఆధునీకరించి అన్ని హంగులతో సిద్ధం చేస్తున్నామన్నారు. నారాయణ సార్ ఆధ్వర్యంలో మరెన్నో అభివృద్ధి పనులు జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి సతీమణి రమాదేవి తెలిపారు. మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ మాట్లాడుతూ.. నారాయణ అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే నారాయణ గారని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తల్లాపాక అనురాధ అన్నారు. సిటీ నియోజకవర్గ స్లోగన్ ఇదే అని.. నారాయణ మంత్రమే అభివృద్ధి తంత్రం అన్నారు. నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో నారాయణ లాంటి నేతను ఇప్పటివరకు నా జీవిత చరిత్రలో చూడలేదన్నారు. ఏడాదికి 10 కోట్ల సొంతనిధులతో నారాయణ దంపతులు కార్యకర్తలకు సహాయం అందిస్తున్నారని, నారాయణకి 2029 ఎన్నికల్లో లక్షా మెజారిటీ ఇచ్చి కృతజ్ఞత తెలుపుదామన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ ప్రెసిడెంట్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## క్యారీ బ్యాగులకు డబ్బు వసూలు చేయడం

# అన్యాయమైన చర్య

*(మొదటి పేజీ తరువాయి)*



ఆహారం, ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. వినియోగదారుల రక్షణ, సాధికారత కోసం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ 27.11.2024న ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం వినియోగదారుల నుంచి క్యారీ బ్యాగులకు డబ్బు వసూలు చేయడం వినియోగదారుల రక్షణ చట్టం-2019 ప్రకారం అన్యాయమైన వాణిజ్య పద్ధతికి సమానమని స్పష్టం చేశారు. ప్రపంచీకరణ, సాంకేతికతలు, ఈ-కామర్స్ మార్కెట్లు మొదలైన ఈ యుగంలో వినియోగదారుల రక్షణ కోసం వినియోగదారుల రక్షణ చట్టం, 1986 స్థానంలో కొత్తగా వినియోగదారుల రక్షణ చట్టం-2019 అమలులోకి తెచ్చామన్నారు. కొత్త వినియోగదారుల రక్షణ చట్టం- 2019 ద్వారా సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) ఏర్పాటు చేశామని, వినియోగదారుల కమిషన్లలో న్యాయనిర్ణయ ప్రక్రియను సరళీకరించడం, వినియోగదారుల కమిషన్ల ఆర్థిక అధికార పరిధిని పెంచడం, ఫిర్యాదును ఆన్‌లైన్‌లో దాఖలు చేయడం, విచారణ కోసం వీడియో కాన్ఫరెన్సింగ్, దాఖలు చేసిన 21 రోజుల్లోనే ఫిర్యాదులను అంగీకరించే వెసులుబాటు తీసుకొచ్చామని వివరించారు. కల్తీ ఉత్పత్తులు/నకిలీ వస్తువుల తయారీ/అమ్మకానికి శిక్షా నిబంధనలు, ఇ-కామర్స్ అమ్మకాలలో అన్యాయమైన వాణిజ్య పద్ధతులను నివారించడానికి నిబంధనలు రూపొందించబడ్డాయని చెప్పారు. వినియోగదారుల రక్షణ చట్టం, 2019 నిబంధనల ప్రకారం, సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) 24.07.2020న ఉనికిలోకి వచ్చిందని, అన్యాయమైన వాణిజ్య పద్ధతుల వల్ల వినియోగదారులకు కలిగే నష్టాన్ని నివారించడానికి, వాపసులు, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా తప్పుదారి పట్టించే ప్రకటనలను నిరోధించడం, నియంత్రించడం దీని ప్రధాన ఉద్దేశమన్నారు.

# మాఫీ చేస్తాననే హామీనే మాఫీ చేసిన ఘనుడు.. చంద్రబాబు

## ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** అధికారం కోసం అలివినని హామీలను ఇస్తూ ద్వాక్రా రుణాలు, రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి తరవాత ఆ హామీల ను మాఫీ చేసిన ఘనుడు చంద్రబాబు ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఏదేవా చేశారు. బుధవారం మండల కేంద్రమైన వరికుంట పాడులో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మందలపు తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ చంద్రబాబు ఏడాది పాలనంత కక్షపూరిత చర్యలు సూపర్ సిక్స్ సహా 143 హామీలను ఎగ్గొట్టడమే లక్ష్యంగా సాగింది. హామీలను ఇచ్చి ఏడు కోట్ల మంది ప్రజలను వహించారు ప్రశ్నిస్తే రెడ్ బుక్కు రాజ్యాంగంతో బెదిరిస్తు న్నారు. పిల్లలకు ఫీజులు లేవు, యువతకు ఉద్యోగాలు లేవు నిరుద్యోగులకు భృతి లేదు, ఇదేనా సుపరిపాలన? ఎన్నికల ఏడాది ఉన్నార ముందే నుంచి చంద్రబాబు లోకేసు సహా టిడిపికి చెందిన చిన్న పెద్ద నాయకులు వరకు ప్రజల ఇళ్లలో వెళ్లి తమ ప్రభుత్వం వస్తే ఆడబిడ్డ నుది కింద చంద్రబాబు ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున ఇచ్చేలా పథకం అమలు చేస్తారని ఊదరగొట్టారు. తీర 13 నెలల పాటు పథకం కింద డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టి.. ఇప్పుడేమో ఈ పథకాన్ని అమలు చేస్తే రాష్ట్రాన్నే అమ్మాల్సి ఉంటుందంటూ ప్రభుత్వంలోని కీలక నేత అచ్చం నాయుడు వ్యాకనించటం ఓటమి మోసాలకు పరాకాష్టగా నిలిచింది అని అన్నారు. చంద్రబాబు ప్రజల కోసం చేసిన వాగ్దానాలను వివరించేందుకే రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.అక్రమ అరెస్ట్ లకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడరని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్టులు లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్టులు చేస్తున్నారు. ఎదురు నిలబడి జగనన్నని ముఖ్యమంత్రిగా చేసేంతవరకు పోరాడుదామని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎవ్వరు అధైర్య పడవద్దని అండగా నేనుంటా అని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని నాయకులు,కార్యకర్తలు గ్రామ గ్రామాన పర్యటించి బాబూ మోసాలను ప్రజలకి వివరించి రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు జగనన్నని ముఖ్యమంత్రి చేసుకోవటం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో స్ట్రోక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ షేక్ అలీ అహ్మద్, వైయస్ఆర్సీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు అంకినపల్లి నరసింహారెడ్డి, నియోజకవర్గ బూత్ అధ్యక్షులు యర్రగుటి చెంచు రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి సిద్దయ్య, మానం మస్తానయ్య, బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి, పోలిబోయిన మల్లికార్జున, నేలటూరి నాగరాజు, అడుసుమల్లి సిసింద్రీ, భాస్కర్, దేవన మధు, అంబటి రాజేష్, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# తటపర్తి రమేష్ సేవలు ఉన్నతమైనవి : డీఎస్పీ శ్రీధర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు తటపర్తి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం డిఎస్పి కార్యాలయంలో కానిస్టేబుల్ లకు హోం గార్డులకు డీఎస్పీ చేతుల మీదుగా వారికి యూనిఫారాలు కంటి అద్దాలు టోపీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలకు దగ్గర్లో ఉంటూ వారికి సేవలో అందిస్తూ విధి నిర్వహణలో పోలీస్ సేవలు గుర్తించి నా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు రమేష్ తన సొంత నిధులతో ఈ కార్యక్రమం చేయడం అభినందనీయమని సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే వర్షాలకు తడవకుండా రైన్ కోట్లు కూడా అందజేయాలని కోరారు. వెంటనే స్పందిం చిన తటవర్తి రమేష్ సుమారు 80 మంది పోలీస్ సోదరులకు రైన్ కోట్లు అందించారని తెలిపారు. అనంతరం తటవర్తి రమేష్ మాట్లాడుతూ.. కావలి పట్టణంలోనే ట్రాఫిక్‌లో పనిచేస్తున్న వివిధ విభాగాల ఎస్ఐలు, ఎఎస్ఐలు, కానిస్టేబుల్, హెూంవర్క్, హెూంగార్డులకు వారు చేయుచున్న సేవలను గుర్తించి సహాయం చేయాలని ఆలోచన వచ్చిందని ఆలోచనతోనే కావలి డీఎస్పీ పి.శ్రీధర్ ద్వారా వన్ టౌన్ టూ టౌన్ రూరల్ సమక్షంలో ఈ కార్య క్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్, రెండో పట్టణ గిరిబాబు,పోలీస్ సిబ్బంది, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, సెవెన్‌లైన్స్ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు మిత్రులు పాల్గొన్నారు.

# మోసాలు జగన్ పాలనలోనే

### మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** 2019 నుంచి 2024 మార్చి వరకు జగన్ పాలన క్యూఆర్ కోడ్‌తో ప్రజలను మోసం చేయలేదా సాగరం వైసీపీ నేతలు సమస్యలను ప్రజల నుంచి దృష్టి మళ్లించడానికి డ్రామాలాడుతున్నారని అనంతసాగరం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, గౌరవరం గ్రామ సర్పంచ్ శాఖమూరి సుబ్బారావు విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బాబు హామీ మోసమా అసలు మోసం ఎవరిదని అన్నారు. ప్రజల ఆశలకే హామీ ఇచ్చిన బాబు, వాస్తవాలు తట్టుకోలేక క్యూఆర్ కోడ్ వెనక దాక్కున్న జగన్ గ్యాంగ్ అన్నారు. మా ప్రభుత్వం అధికారంలో రాగానే రైతు సమస్యలు, నిరుద్యోగ భృతి, గ్రామాల అభివృద్ధి, కీలక అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, పెన్షన్ పెంపు, మహిళలకు ఉచిత గ్యాస్, సంవత్సరానికి మూడు సిలిండర్లు,ఉచిత విద్యుత్తు, నిరుద్యోగులకు పారదర్శక భృతి, విద్యార్థులకు ఉపాధి మార్గదర్శనం, నైపుణ్యం అభివృద్ధి, మహిళలకు ద్వాక్రా సంఘ రుణాలు పునర్ధరణ, రైతులకు మార్కెట్ ప్రోత్సాహం భీమా సదుపాయం టిడిపి గ్యారంటీ, వాస్తవ అభివృద్ధిని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించి ఉన్నారని ఎన్నికల లో ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.జగన్ పాలనపై ప్రజలకు,విసుగుచెంది 2024 సాధారణ ఎన్నికల్లో ప్రజలు తీర్పు మర్చిపోలేదా అన్నారు. అభివృద్ధికి ఓటు, భవిష్యత్తుకే తెలుగుదేశం పార్టీ మద్దతు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వక కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక పరిజ్ఞానంతో భవన నిర్మాణ అనుమతులు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ వారి ఆదేశముల మేరకు పట్టణ, గ్రామీణ ప్రణాళిక శాఖ సంచాలకులు ఆర్‌జే. విద్యుల్లత పర్యవేక్షణలో రీజనల్ డైరెక్టర్ పి.మధుకుమార్ ఆధ్వర్యంలో సాఫ్టెక్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు స్థానిక భాష్యం వివేకానంద స్కూల్ సెమినార్ హాల్ 5వ ఫ్లోర్ నందు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో గల ఎల్‌టిపిలకు డిపిఎంఎస్ 2.0 సివిట్ స్మార్ట్ డ్రాఫ్టింగ్ పై శిక్షణ తరగతులు బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ తరగతులను సాఫ్టెక్ సిబ్బంది ద్వారా నిర్వహించారు. సాఫ్ట్ వేరు వలన ప్రస్తుతం ఉపయోగించుచున్న డిపిఎంఎస్‌లోని లోటుపాట్లు సవరించుకొనుటయే కాకుండా మరింత సులభతరంగా కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో భవన నిర్మాణ అనుమతులు ఇచ్చుటకు సాధ్యపడునని తెలిపియున్నారు. శిక్షణా తరగతులకు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సంబంధించిన ఎల్టీపీలు, ఎంఆర్ఎస్ సాఫ్టెక్ సిబ్బంది, రీజినల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొని ఉన్నారు.

# ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై అవగాహన



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై అవ గాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా గ్రామాలలోని ప్రజలకు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై అవగాహన కల్పించి మీకు ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేయాలని ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి ప్రతాపరెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ఎం.సురేష్ బాబు, ఏపీవో సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కాలర్ పూర్ ఎస్సీ కాలనీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయడం జరి గింది. మండలంలోని పలు గ్రామాలలో మెగా బ్రదర్స్ జన్మదిన వారోత్స వాల్లో భాగంగా జనసేన పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కడప జిల్లా సుంకర శ్రీనివా సులు సహకారంతో జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీ ల మర్రిపాడు మండల జనసేన పార్టీ కార్యదర్శి కన్నెమారకాల హరికృష్ణ, ఆధ్వర్యంలో జనసేన పార్టీ సిమెంట్ బెంచీలు పెట్టి బుధవారం రిబ్బన్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మరిపాడు మండల వ్యాప్తంగా జనసేన పార్టీ సిమెంట్ బెంచ్లే కాదు పార్టీ బలోపేతానికి సాయిశక్తులు పనిచేస్తామని అన్నారు. ఈ సందర్భంగా స్వీట్లు మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు ప్రసాదు, రామస్వామి, జనసేన అభిమానులు టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాల్లో చేరండి : ఎంపీడీఓ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ సదుపాయంలో భాగంగా ఇల్లు కట్టేందుకు పొదుపు సంఘాలకు అదనపు సహాయం చేస్తుందని ప్రతి మహిళ పొదుపు సంఘాల్లో చేరాలని అనంతసాగరం మండలం ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రారంభించిన గృహ నిర్మాణాలని పూర్తి చేసుకోవాల్సిందిగా లబ్ధిదారులకు సూచించారు. కాంట్రాక్టర్ చేపట్టిన నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉన్నదని లబ్ధిదారులు దృష్టికి తీసుకుని వెళ్లారు. దీనిపై ఎంపీడీవో స్పందించి హౌసింగ్ అధికారులతో చర్చించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఏపీవో, సాంకేతిక క్షేత్ర సహాయకులతో గృహ నిర్మాణాలు లబ్ధిదారులకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇవ్వవలసిన 90 రోజుల పని దినాలను బిల్లు వెంటనే మంజూరు చేయాలని ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, గృహ నిర్మాణాలు పూర్తి చేయడానికి అదనపు సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని లబ్ధిదారులు ఈ విషయాన్ని గుర్తించి ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చిన్నబ్బాయి, పంచాయతీ కార్యదర్శి ఏ వెంకటేశ్వర్లు, గ్రామ రెవెన్యూ అధికారి ఉదయగిరి ప్రభాకర్,హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజయ్య, ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్, తెలుగుదేశం నాయకులు అబ్దుల్ రెహమాన్, శానం బోయిన పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులంటే అధికారులకు చిన్న చూపా !

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం మొలకలపూండ్ల రెవెన్యూ కమ్మవారిపలి గ్రామంలో అనేక సంవత్సరాలుగా యానాదులు సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా ఖాళీ చేయించేందుకు సైదాపురం రెవెన్యూ అధికారులు ప్రయత్నాలు చేస్తూ యానాదులకు పదేపదే నోటీసులు పంపుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక కాలనీవాసులు యానాదుల సంక్షేమ సంఘం దృష్టికి తీసుకురాగా బుధవారం యానాదుల సంక్షేమ సంఘం, బృందం ఆ గ్రామానికి వెళ్లి బాధితులతో మాట్లాడి అనంతరం సైదాపురం తహసిల్దార్‌తో సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసి పెంచలయ్య మాట్లాడుతూ.. గతంలో పని చేసిన ఎమ్మార్వో ఇలాంటి ప్రయత్నాలు చేయగా తాము కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆ ప్రయత్నాలను విరమించుకున్నారని మళ్లీ ప్రస్తుత తహసిల్దార్ అలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది సరైనది కాదని తహసిల్దార్‌కి స్పష్టం చేశారు. యానాదుల మైన తాము సాగు చేసుకుంటున్న పొలాల జోలికి వస్తే తమకు ఆత్మహత్యలే శరణమని బాధిత యానాదులు తహసిల్దార్‌కి తెలియజేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి యానాదులు సాగు చేసుకుంటున్న పొలాలకు



ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య కోరారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం, రాష్ట్ర అధ్యక్షులు కెసి. పెంచలయ్య, తిరుపతి జిల్లా అధ్యక్షులు, తలపల చెంచు మల్లికార్జున రావు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, స్థానిక గిరిజనులు, ఏకోలు వెంకటయ్య, ఏకోలు శ్రీనివాసులు, కోలా రమేష్, యాదగిరి బాలు, ఏకోలు వెంకటేష్, ఏకోలు శ్రీనివాసులు, ఎల్లంపల్లి శీనయ్య, ఏకోలు అనంతయ్య పాల్గొన్నారు.

# డ్రైన్ కాలువలపై శాశ్వత నిర్మాణాలను చేపట్టొద్దు : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డ్రైను కాలువలలో పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులకు అడ్డంకిగా ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 8వ డివిజన్ ఆర్ఎస్ఆర్ మున్సిపల్ పాఠశాల పరిసర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. పాఠశాల ప్రహరీ గోడ చుట్టూ ఉన్న డ్రైన్ కాలువలో నిరంతరం పూడిక తీత పనులను, సిల్ట్ ఎత్తివేత కార్యక్రమాలను చేపట్టి మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి డ్రైన్ కాలువలపై అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. కాలువలలో పూడికతీతకు అడ్డంకిగా నిర్మించి ఉన్న చిన్నపాటి దుకాణాలు, మెట్లు, ర్యాంపులు, ఇతర నిర్మాణాలను తప్పనిసరిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. డ్రైను కాలువలపై ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దని స్థానిక ప్రజలకు కమిషనర్ సూచించారు. డ్రైన్ కాలువలపై నిర్మించి ఉన్న అక్రమ నిర్మాణాలను యజమానులే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కమిషనర్ హెచ్చరించారు. అనంతరం కమిషనర్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రహరీ గోడ చుట్టూ ఉన్న డ్రైను కాలువలను ఆక్రమిస్తూ చేపట్టిన శాశ్వత నిర్మాణాలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల నేతృత్వంలో సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఆఫీసరు సతీష్ కుమార్ శానిటేషన్ విభాగం, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆదూరు సుష్మా

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆదూరు సుష్మాను నియమించినట్లు ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ పద్మజా యాదవ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని బీవీనగర్ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో బిసి మహిళ విభాగాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళలను చైతన్యవంతం చేసి వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. చట్టసభల్లో బీసీ మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించేందుకు పార్లమెంట్లో చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎంపికైన ఆదూరి సుష్మా మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. బిసి మహిళా విభాగాన్ని జిల్లాలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని



తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు వల్లెపు రజిని, ఊడతా శైలజ, జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, మౌనిక, బుజ్జమ్మ, సుజాత, బండి ప్రసాదు, మల్లెపు వెంకటేశ్వర్లు ఆదూరు శ్రీధర్, సుధాకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాలెంలో ప్రత్యేక ఆధార్ క్యాంప్




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చింతలపాలెం గ్రామంలో బుధవారం ఎస్టీవర్గాలకు సంబంధించిన ప్రత్యేక ఆధార్ క్యాంపు స్థానిక పాఠశాల నందు నిర్వహించారు పంచాయతీ కార్యదర్శి ఎం.విజయమ్మ ఆధ్వర్యంలో జరిగింది సున్నా నుండి ఆరు సంవత్సరాల మధ్య వయస్సు గల ఎస్టీ వర్గములకు చెందిన పిల్లలకు జనన ధ్రువీకరణ పత్రం ఆధారంగా కొత్త ఆధార్ నమోదు చేశారు ఆరు సంవత్సరాల పైబడిన వారికి తహసిల్దార్చే జారీ చేయబడిన దోమిసిల్ ధ్రువీకరణ పత్రము ద్వారా ఆధార్ నమోదు చేస్తున్నారు గతంలో ఆధార్ పొంది ఉండి ప్రస్తుతం పోగొట్టుకొని ఉన్నవారికి కూడా తిరిగి ఆధార్ కార్డులు పొందేందుకు ప్రత్యేక ఆధార్ కార్డు క్యాంపు నందు వీలు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త డి పద్మావతి మహిళా పోలీస్ మౌనిక ఆధార్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వీపీఏలు రైతులకు అందుబాటులో ఉండాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి వ్యవసాయ సబ్ డివిజన్‌లో పని చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు(విఏఏ) రైతులకు అందుబాటులో ఉండాలని ఏడిఏ జి.లక్ష్మిమాధవి పేర్కొన్నారు. ఆమె బుధవారం తన కార్యాలయంలో ఐదు మండలాల వ్యవసాయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదు తప్పని సరిగా చేయాలన్నారు. అనంతరం అన్నదాత సుఖీభవ, మట్టి నమూనాల పై, పచ్చిరొట్ట విత్తనాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వ్యవసాయాధికారులు చెన్నారెడ్డి, సుబ్బారెడ్డి, కవిత, మాధవ, సునీల్, ఏఈఓలు సుధీర్, వినోద్, సుస్మిత, సాంబశివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు డీఈలకు ఈఈలుగా పదోన్నతి





**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరపాలక సంస్థలో ఇన్చార్జి ఈఈగా ఉన్న పి. అనిల్ కుమార్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నతి కల్పించారు. అలాగే నెల్లూరు నగరపాలక సంస్థలో, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉన్న పి.వేణుగోపాల్‌కు గుంటూరు నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పదోన్నతి కల్పించి బదిలీ చేశారు. పదోన్నతి పొందిన అధికారులను నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు అభినందనలు తెలిపారు.

## వైసీపీ నాయకులు కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే సమీక్ష



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో బుధవారం సాయంకాలం కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కావలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం కావలి నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులు పరిణామాలపై తీవ్రంగా చర్చించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మోసపూరితమైన మాటలతో గద్దినెక్కాడని తను వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదని ప్రజల పక్షాన న్యాయం జరిగేందుకు ఎంతవరకైనా పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు.

## కొత్త వెల్లంటి గ్రామంలో రెవెన్యూ సదస్సు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని కొత్త వెల్లంటి గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ంవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో రెవెన్యూ సమస్యలకు పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు ఏవైనా సమస్యలకు ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో అధికారులకు తెలియజేస్తే వెంటనే పరిష్కార మార్గం ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల డిప్యూటీ తాసిల్దార్ నాజర్, మండల సర్వేయర్ రామ్ కుమార్, రిసర్వే టీడీ మాధవి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్, సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, కో -క్లస్టర్ ఇంచార్జ రాపూర్ శేఖర్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ టి.లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ ఆఫీసర్‌గా కనకాద్రి బాధ్యతలు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్‌గా డాక్టర్ కనకాద్రి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడున్న హెల్త్ ఆఫీసర్ చైతన్యను బదిలీ చేయడంతో ఆయన స్థానంలో కనకాద్రిని హెల్త్ ఆఫీసర్‌గా నియమించారు. దీంతో కనకాద్రి హెల్త్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. నూతన హెల్త్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కనకాద్రిని పబ్లిక్ హెల్త్ సిబ్బంది, శానిటరీ అధికారులు అభినందించారు.

# చేపలమార్కెట్‌లో సౌకర్యాలు మెరుగుపరచండి : మేయర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం లోని 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ మద్దినేని మస్తానమ్మ, స్థానిక నాయకులు శ్రీధర్‌తో కలిసి మేయర్ స్రవంతిజయవర్ధన్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పారిశుధ్య పనుల పరిశీలనలో భాగంగా 6వ డివిజన్ లోని శెట్టిగుంట రోడ్డు చేపలమార్కెట్ ప్రాంతంలో పారిశుధ్య పనులను పరిశీలించడం జరిగింది. ఇక్కడ ఉన్నటువంటి చేపల మార్కెట్ సముదాయంలో వాటర్ ఫెసిలిటీ, షెడ్ వంటి సౌకర్యాలు మెరుగుపరచాలని మార్కెట్ సముదాయం వినియోగదారులు కోరడం జరిగింది వారు అడిగిన సౌకర్యాలు నాలుగు అయిదు రోజుల్లో ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను. ర్యాంపు, గేట్ వంటి సదుపాయాలు అడిగారు అవి అధికారులు ఎస్టిమేట్ చేసియున్నారని, ఆ పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. తర్వాత స్థానికంగా మౌలాసాహెబ్ పర్యటించి పారిశుధ్యపనులు నిర్వహణ,



సమస్యలను మేయర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నగరపాలక సంస్థ డీఈ రఘురాం, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార దిశగా సుపరిపాలనలో తొలిఅడుగు



**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం దిశగా సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం కలిగిరి మండలం అంబటి వారి పాలెంలో మంగళవారం జరిగింది. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి, సుపరిపాలనలో తొలిఅడుగు, కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ పథకాలు అందుతున్నాయా లేదా అని అడుగుతూ, ముందుకు నడిచారు. గ్రామంలోని మౌలిక వసతులు, వ్యక్తిగత సమస్యలు, కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అధికారులతో మాట్లాడి, సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. తల్లికి వందనం అందిన విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ప్రభుత్వం తీరు ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులకు నూతన విద్యా విధానంపై తెలియజేయాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, చీమల తాతయ్య, అంబటి శంకరయ్య, సుబ్రహ్మణ్యం, గ్రామ నాయకులు, ఎర్రగుంట రమణారెడ్డి, ఎర్రగుంట రాజశేఖర్, మండల అధికారులు, క్లస్టర్, యూనిట్, ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, మండలం, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్‌లో 35వ ర్యాంకు సాధించిన విద్యార్థికి సత్కారం

**కావలి, మేజర్‌న్యూస్ :** జవహార్ భారతి డిగ్రీ కళాశాల 2010-13 విద్యా సంవత్సరంలో బిఎ డిగ్రీ కోర్సు పూర్తి చేసిన తర్వాత కాలంలో 2024వ సంవత్సరంలో జరిగిన సీల్ సర్వీస్ పరీక్షలు ఆల్ ఇండియా స్థాయిలో 35వ ర్యాంకు సాధించిన ఎం.ఉదయ్ కృష్ణారెడ్డికీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జవహార్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ, ఉదయ్ కృష్ణారెడ్డి చురుకైన క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా పాఠ్యాంశాలతో పాటు ప్రతిరోజు గ్రంథాలయాన్ని సందర్శించడమే కాకుండా క్రీడలకు కరికుల్ యాక్టివిటీస్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఇలా కళాశాలలో ఉన్న అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకొని అచంచల విశ్వాసంతో, ఎంతో శ్రమకోర్చి, సివిల్ సర్వీస్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకును సాధించడం కళాశాలకు ఎంతో గర్వమని తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య వక్త హాజరైన విశ్వదయ రెక్టర్ డి.వినాయకుమారెడ్డి మాట్లాడుతూ.. ఉషోదయ ఆదర్శలకు ఆలోచనలకు ఉదయ్ కృష్ణారెడ్డి ఒక ప్రతిని ప్రతినిధు లాంటివాడని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ.. ఉదయ కృష్ణారెడ్డి ఆదర్శంగా తీసుకొని మన విద్యార్థులు ఎంతో మంది ఉదయ కృష్ణారెడ్డి వలె తయారు కావాలని రాణించాలని తమ



ఆశాభావాన్ని వ్యక్తం చేశారు అనంతరం అవార్డు గ్రహీత కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఒక విద్యార్థి జోహార్ పార్టీ లాంటి కళాశాలలో చేరినట్లయితే ఉన్నత శిఖరాలు అధిరోహించడమే కాకుండా సమగ్ర మానవుడిగా తయారు కావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఎవరు భారతీయ ఎంతో మంది పేద విద్యార్థులను గొప్పవాళ్లుగా చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ పాలకమండలి సభ్యులు విశ్రాంతి అధ్యాపకులు ప్రస్తుత అధ్యాపక అధ్యాపకేత్రా సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎయిర్టెల్ ఫేక్ కాల్స్ లింకును బ్లాక్ చేయడంపై అవగాహన




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న బీమాస్ కేఫ్ దగ్గర ఎయిర్టెల్ కు వస్తున్న రాంగ్ కాల్స్ వాటిని రిసీవ్ చేసుకోకుండా ఆ లింకును ఎలా బ్లాక్ చేయాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి డిఎస్పి పి.శ్రీధర్ హాజరై అనంతరం వారు మాట్లాడుతూ.. ఎయిర్టెల్‌కు వస్తున్న ఈ ఫేక్ కాల్స్ ను ఏ విధంగా బ్లాక్ చేయాలి ఏ కాల్స్ మాట్లాడాలి ఏ కాల్స్ సైబర్ క్రైమ్ జరుగుతుందో వినియోగదారులకు పూర్తిగా వివరించారు. నేడు యువత ప్రభావం ఎక్కువ సెల్ఫోన్ మీద ఆధారపడి ఉందని వారి జీవితాలు అధోగతి పాలు కాకుండా సమాజంలో మంచిగా ఎదగాలని వాడే సెల్ఫోన్ విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రీపెయిడ్ జిఎం రవి, ఏపిబి జిఎం పవన్, ఏపీబి టీం. కిరణ్ బ్రాండ్ బ్యాండ్ టిఎస్ఎం తరుణ్ ఈ కార్యక్రమం ఎయిర్టెల్ సిబ్బంది ఆధ్వర్యంలో కావలి డిస్ట్రిబ్యూటర్ సోంశెట్టి సునీల్ కుమార్ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి డిఎస్పి శ్రీధర్ ఎయిర్టెల్ డిస్ట్రిబ్యూటర్ కు యాజమాన్యానికి తినిపించడం జరిగింది.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డికి అభినందనలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన సందర్భంగా వైసిపి 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా ఆధ్వర్యంలో బుధవారం సిటీ వైసీపీ కార్యాలయంలో 42వ డివిజన్ ముస్లిం మైనారిటీ నేతలు చంద్రశేఖర్ రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. చంద్రశేఖర్ రెడ్డికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి లభించడం వారి సమర్థతకు నిదర్శనమన్నారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని ఎలాంటి పదవి వరించిన ఆ పదవికి వన్నె తీసుకొచ్చేలా ఆయన పనిచేస్తారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు,హంజా హుస్సేని, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మున్వర్, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి జహీద్, మైనార్టీ నేతలు అలీమ్, సందాని, రమీజా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి అభినందనలు వెల్లువ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన సందర్భంగా బుధవారం వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, 46 డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్ ఆధ్వర్యంలో 46 డివిజన్ నాయకులు కార్యకర్తలు చంద్రశేఖర్‌రెడ్డిని సిటీ వైసీపీ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వేలూరు మహేష్ మాట్లాడుతూ.. చంద్రశేఖర్ రెడ్డికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి లభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## లెక్కలవారిపాలెంలో లేగ దూడల ప్రదర్శన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలోని లెక్కలవారి పాలెం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్, పశు గణనాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో లేక దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని డిప్యూటీ డైరెక్టర్ మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి రైతులు అవలంబిస్తున్న పద్ధతులను,ఆరోగ్యకరమైన పశువులగా తీర్చిదిద్దే అంశాలపై ఆయన సలహాలు సూచనలు ఇచ్చారు. పరిపుష్టి కలిగిన లేగదూడలు పుట్టాలంటే, దాణా వివరాలను రైతులకు తెలియజేశారు. లేగ దూడలు రైతులకు మంచి ఆదాయపు వనరులుగా ఉపయోగపడతాయాన్ని, ఖనిజ లవనాలు కలిగిన సమృద్ధి కలిగిన దాణ ఇవ్వడం వలన ఆరోగ్యావంతమైన లేగ దూడలు పుడతాయాన్ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరు ఏడీఏ రఘునాధ్ రెడ్డి, ఆత్మకూరు ఏడీఏ వెంకటేశ్వర్లు రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణయ్య, వీర శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రజల కష్టం తీరుతున్న వేళ హద్దులు లేని ఆనందం

- గంగిరెడ్డిపాలెం టు బొట్టు వారి పాలెం గ్రామాలను కలుపుతూ బ్రిడ్జి ఏర్పాటు
- బ్రిటీష్ కాలం నుండి నేటి వరకు పడుతున్న కష్టానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ద్వారా విముక్తి

**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** పల్లె ప్రజల కష్టం తీరుతున్న వేళ వారి ఆనందానికి హద్దులు ఉండవు, అలాంటి సంఘటన కలిగిరి మండలం భట్టువారిపాలెంలో చోటు చేసుకుంది. వివరాల్లోనికి వెళితే కలిగిరి మండలం, గంగిరెడ్డిపాలెం గ్రామాల మధ్య ఉన్న వాగుకు నాటి బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు ఎన్నో ఏళ్లుగా వంతెన నిర్మించాలన్న గ్రామస్తుల కల కలగానే మిగిలిపోయింది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో కల నిజమైంది. గతంలో పాలించిన ఎంతోమంది ఎమ్మెల్యేలకు ఈ సమస్యను తెలియజేసినప్పటికీ, పట్టించుకున్న దాఖలాలు లేవు. కొద్దిపాటి వర్షానికి ఆ వాగు ప్రవహిస్తూ రెండు గ్రామాల మధ్య రాకపోకలను నిలిపివేస్తుంది. భట్టువారి పాలెం నుండి పాఠశాలకు వెళ్లే విద్యార్థులు పనిమీద పట్టణాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొనేవారు. ఒక్క మాటలో చెప్పాలంటే వర్షం వస్తే ఆ గ్రామం దిగ్బంధంలో ఉండిపోయేది.

గ్రామానికి పై ఎత్తున చెరువు ఉన్నందున, చెరువు అలుగు పారితే నడుము లోతు నీటిలో నడవాల్సిన పరిస్థితులు ఉండేవి. గర్భవతులు, వ్యాధిగ్రస్తులు, ఆసుపత్రికి వెళ్లాలంటే వీలు పడేది కాదు.దీంతో గతంలో అనేకమంది ప్రాణాలు విడిచారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం సర్పంచ్ ఎస్.మాధవ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినందున ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రోడ్డు రవాణా శాఖ అధికారులతో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణం కోసం సుమారు కోటి 50లక్షల రూపాయలతో మంజూరు చేయించారు. వంతెన పనులను ప్రారంభించడంతో ఆ గ్రామాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మనసున్న మారాజు, మనసు వెన్న ఎమ్మెల్యే మిన్న అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే



మంచితనానికి మానవరూపం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని, ఎన్నికల ప్రచారంలో భాగంగా బొట్టు వారి పాలెం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చి, నేను ఎమ్మెల్యే అయితే, బ్రిడ్జిని నిర్మిస్తానని మాట ఇచ్చారని మాటను నిలబెట్టుకున్నారని, ఇటువంటి ఎమ్మెల్యేని గతంలో చూడలేదని గ్రామస్తుడు రత్తయ్య తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్, రాజకీయాలలోనికి రాకమునుపే కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించారని, ఎంతోమందిని ఆదుకున్నారని, అన్నా క్యాంటీన్ ద్వారా పేదల ఆకలి తీర్చారని, ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా మారుమూల గ్రామాలలో సైతం వైద్య సేవలు అందించారని, ఇటువంటి ప్రజా సేవకుడు మనకు ఎమ్మెల్యే కావడం మన అదృష్టమని రత్తయ్య తెలిపారు. ఏది ఏమైనప్పటికీ నేటి కాలానికి బ్రిడ్జి నిర్మాణం కానుందని ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామస్తుడు రత్తయ్య**

### మాటల ఎమ్మెల్యే కాదు చేతల ఎమ్మెల్యే కాకర్ల సురేష్



ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాటల ఎమ్మెల్యే కాదు చేతల ఎమ్మెల్యే అంటూ గ్రామస్తులు రమాదేవి ప్రశంసించారు. ఎన్నో ఏళ్లుగా వాగు నీటిలో అవస్థలు పడ్డామని, ఆ అవస్థలకు విముక్తి కల్పిస్తూ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో రోడ్లు బాగుపడ్డాయని, ఇటువంటి బ్రిడ్జిలు ఏర్పాటు చేసి, రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే పది కాలాలపాటు ఉండాలని, అప్పుడే గ్రామాలు బాగుపడతాయని తెలిపారు.

**రమాదేవి గ్రామస్తురాలు**

## హత్య కేసులో ముద్దాయి అరెస్ట్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** గత శుక్రవారం నెల్లూరు నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ జగనన్న కాలనీలో జరిగిన హత్య కేసును నవాబుపేట పోలీసులు చేదించారు. హత్య చేసిన ముద్దాయిని అరెస్టు చేసినట్లు నవాబుపేట పోలీస్ స్టేషన్ సిఐ జి.వేణుగోపాల్‌రెడ్డి బుధవారం తెలియజేశారు. వివరాల్లోకి వెళితే.. 18-07-2025 అర్ధరాత్రి జగనన్న కాలనీ నందు ఒంటరిగా ఉన్న తన తమ్ముడు పూడి వంశీకృష్ణ (26) భగత్ సింగ్ కాలనీ నివాసినీ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కర్కసంగా చంపి పారిపోయినట్లు మృతుని అక్క ఇచ్చిన రిపోర్ట్ పై కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ, ఏఎస్పీ, డీఎస్పీ అదేశాలతో నవాబుపేట సీఐ జి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారి సిబ్బందితో దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ ముద్దాయిను మీడియా ముందు ప్రవేశపెట్టి మాట్లాడుతూ.. 22-07-2025 సాయంత్రం నాలుగు గంటలకు ప్రశాంతి నగర్ వద్ద ముద్దాయి మల్లు సుధీర్ (26) కిసాన్ నగర్ నివాసిని పట్టుకొని విచారించగా ముద్దాయి, మృతుడు స్నేహితులై చెడు వ్యసనాలకు బానిసలై తిరుగుతూ ఉన్న క్రమంలో వారి ఇద్దరి మధ్య ఏర్పడిన మనస్పర్థలు కారణంగా ముద్దాయి లేని సమయంలో అతని ఇంటికి మృతుడు వంశీకృష్ణ వెళ్లి ఇంట్లో సామాన్లు పగలగొట్టిన విషయమై మృతునిపై ముద్దాయి కక్ష పెంచుకొని మృతుడిని అంతమెందించాలని నిర్ణయించి పథకం ప్రకారం గత శుక్రవారం అర్ధరాత్రి జగనన్న కాలనీలో తన ఇంటి బెడ్ రూమ్లో ఒంటరిగా నిద్రపోతున్న మృతుని పై 1/2 హెచ్ పి చిన్న నీళ్ల మోటర్‌తో మృతుని ముఖంపై విచక్షణారహితంగా కొట్టి చంపి హత్య చేసి పారిపోయినట్లు నేరమును మధ్యవర్తుల సమక్షంలో అంగీకరించగ, ముద్దాయిని అరెస్టు చేసి, హత్యకు ఉపయోగించిన చాకు మరియు 1/2 హెచ్ పి చిన్న నీల మోటర్‌ని స్వాధీనం పరుచుకొని నిందితుడిని రిమాండ్కు తరలిస్తున్నట్లు సీఐ వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన నవాబుపేట సిఐ జి.వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఐ రెహిమాన్, శివయ్య, సిబ్బంది ప్రసాద్, రత్నయ్య, వేణు, మస్తానయ్య, గౌస్‌లను జిల్లా ఎస్పీ, డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## బోగోలులలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన ప్రజలకు సంక్షేమం అభివృద్ధి ఫలాలను అందిస్తున్న ఘనత ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని బోగోలు యూనిట్ ఇంచార్జి గోచిపాతల సంజయ్ అన్నారు. బోగోలు మేజర్ పంచాయతీ లోని బేతనియపేట 194వ బూత్‌లో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌చార్జ్ గోచిపాతల సంజయ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం అందించిన పథకాలు గ్రామ సమస్యలు తెలుసుకునేందుకు తలపెట్టిన మహోన్నత కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరు, సమస్యలు అడిగి అధిష్టానానికి తెలియజేసేలా యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ మర్లపాటి బాబు, కో కన్వీనర్ ఎండ్లూరి అనిల్, నాయకులు గోసాల శ్యాంసుందర్, ఎండ్లూరి ఫీలోమాన్ రాజ్, అద్దంకి జయనందం, గుంటగాని రాజకుమార్, వినోద్, వంశీ, చంటి, దీపక్, చిట్టి, నితిన్ పాల్గొన్నారు.

### ఉపాధిహామీ పండ్లతోటల రైతులకు మస్టర్ కష్టాలు



**కలువాయి, మేజర్‌న్యూస్ :** కలువాయి మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పొలాలలో వేసిన మొక్కలకు మొదటి, రెండు, మూడు సంవత్సరాలు మెయింటేన్స్ అందించడం జరుగుతుంది. ఇటీవల కలువాయి మండలంలో ఉపాధి హామీ హార్టికల్చర్ కి రైతులు ముందుకు రావడం లేదు. దానికి కారణం రైతులకు గ్రామస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసి సరైన సమయంలో వాచ్ అండ్ వాచ్ మస్టర్లు,మెటీరియల్ కింద పురుగు మందులు బిల్లులు ఇవ్వకుండా రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని ఉపాధి హామీ హార్టికల్చర్ రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో నిమ్మ, మామిడి మొక్కలకు మెయింటెన్స్ మస్టర్‌లు ఇవ్వకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు స్పందించి హార్టికల్చర్ పై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

### వెన్నవాడలో నారాయణ వైద్యశిబిరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వెన్నవాడలో బుధవారం నెల్లూరు నారాయణహాస్పిటల్ సౌజన్యంతో ఉచితవైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు రోగులను పరిక్షించి మందులు అందజేశారు. వివిద రకాల వ్యాధులున్నవారు, అంధత్వబాధితులు వైద్యపరిక్షలు చేయించుకున్నారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఉచితంగా రవాణా సౌకర్యం కూడా కల్పిస్తామని వైద్యులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం నాయకుడు ఏలూరు కిరణ్, మాధవ్, నరశింహ, టిడిపి అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసులు, ఏలూరు అశోక్, నియోజకవర్గ జనసేన నాయకుడు పసుపులేటి శ్రీరామ్, నారాయణ హాస్పిటల్ పిఆర్‌వో రాఘవేంద్ర, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండలంలోని అనుమ సముద్రం గ్రామంలోని ఎంపీపీఎస్ ఎస్‌డబ్ల్యు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు జి.చిన్నయ్య తన స్వంత నిధులతో నోట్ బుక్స్, పలకలు, బలపాలు, పెన్సిళ్ళు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ డి.సాయిప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణం.. సైడు కాలువలు శూన్యం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దశాబ్దకాలం అరిచిగీపెట్టగా సిమెంటురోడ్లు నిర్మించారు. సైడుకాలువలు ఏర్పాటు చేయలేదు. ఆకాలనీకి మురుగునీరు ఎటూవెళ్లలేని పరిస్థితి. దాంతో అనారోగ్యకరవాతావరణంలో కాలంగడుపుతుంటారు. సిమెంటు రోడ్లు ఎలాగో వేసి ఐదేళ్ళు దాటింది. సైడుకాలువలకు మరో దశాబ్దం వేచిచూడాల్సిందేనా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇది పాలకుల కక్షా, వివక్షా అని కాలనీవాసులు ప్రశ్నిస్తుంటారు. అయినా స్పందించే పరిస్థితి లేనేలేదు. ఈకాలనీ ఆత్మకూరు పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న నువ్వురుపాడు మజరా గ్రామబస్టాండువద్దనే ఉన్న అరుంధతీయకాలనీ. అందరూ ఎస్సీలే. ఎప్పుడు అడిగినా నిధులకొరత అంటుంటారు. ఎస్సీ,ఎస్టీ నిధులంటారు, ఉపాధిహామీ నిధులంటుంటారు. కానీ ఈకాలనీకి మాత్రం మోక్షం కలుగడంలేదు. స్వచ్ఛత, పరిశుభ్రత, వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతయేసేవ, స్వచ్ఛభారత్, స్వచ్ఛఆంధ్రా, మన ఊరు-మనిపరిశుభ్రత, స్వచ్ఛసంకల్ప అనే అనేకపేర్లతో కార్యక్రమాలు నిర్వహిస్తుండే ప్రభుత్వం అనేకదపాలు కాలనీవాసులు అరిగిచీపెడుతున్నా. పత్రికలు ఘోషిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఈకాలనీ వాసుల ఆవేదన అంతాఇంతా కాదు. అధికారులు తమ కాలనీపట్ల కక్షచూపుతున్నారా, వివక్ష పాటిస్తున్నారా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఈకాలనీలో రోడ్లు అధ్వాన్నంగా, సైడు కాలువలు లేకుండా వారు దుర్గంధంమద్య, అసౌకర్యం మద్య జీవనం సాగిస్తుండేవారు. దశాబ్దంపాటు అరిచిఅరిచి అలసిపోయే తరుణంలో ఏడేళ్ళ క్రితం కాలనీలో సిమెంటు రోడ్లు నిర్మించారు. కానీ సైడు కాలువలుమాత్రం ఏర్పాటు చేయలేదు. దాదాపు 40కుటుంబాల ఎస్సీలు అక్కడ నివాసాలున్నారు. అప్పటికీ రోడ్ల అంచున కొంతమేరకు వారే కాలువలను త్రవ్వకున్నారు. ఈకాలనీకి తూర్పు,దక్షిణం రెండువైపులా పంటపొలాలు ఉన్నాయి. అటు మురుగునీరు వెళ్ళే పరిస్థితి లేదు. పడమరవైపు ఎత్తుగా ఉన్నందున అటుగా నీరు వెళ్ళే పరిస్థితి లేదు. ఉత్తరం వైపు ఆత్మకూరు-సోమశిల మార్గం అంచున పెద్దకాలువ ఉంది. కాలనీలో సైడు కాలువలు నిర్మించి ఆనీటిని ఉత్తరంవైపు కాలువలోకి మళ్ళిస్తే వారికి దుర్గంధం బెడద తప్పుతుంది. కాలనీలో మురుగునీరు నిల్వ ఉంటూ తరచూ జ్వరాలు సోకడం, గతంలో ఒకే ఏడు ఐదారుమందికి డెంగ్యుసోకి నెల్లూరు,చెన్నైలకు వెళ్ళి చికిత్సలు చేయించుకున్నారు. రోడ్డు అంచూన మురుగునీరు ఎటూవెళ్ళే పరిస్థితి లేని విషయం గతంలో అనేకమంది ప్రజాప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు వారు విన్నవించినా ఏమాత్రం ఫలితంలేకపోయింది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు, నాయకులు స్పందించి కాలనీలో పరిస్తితి పరిశీలించాలని, తగు చర్యలు తీసుకోవాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. కదలిక వస్తుందేమో చూడాల్సి ఉంది.

# కేంద్ర, రాష్ట్ర పాలకుల వ్యతిరేకవిధానాలపై నిరంతర పోరాటాలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తమ పార్టీ నిరంతర పోరాటాలు సాగిస్తుందని సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరులోని రవి తేజ కళ్యాణమండపంలో నియోజకవర్గ నాలుగవ మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న అంకయ్య మాట్లాడుతూ.. ఆగస్టు 3, 4, 5 తేదీల్లో నెల్లూరులో జరిగే సిపిఐ 26వ జిల్లా మహాసభలకు విరివిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహాసభలను ఉంతో ఉత్సాహంగా ఘనంగా నిర్వహించనున్నామన్నారు. పేదలపక్షాన నిలబడే ఏకైక పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు. ఆగస్టు 22, 23, 24 తేదీల్లో తమ పార్టీ రాష్ట్ర మహాసభలను ఒంగోలులో నిర్వమించనున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభల్లో రానున్న రోజుల్లో కార్మికప్రజావ్యతిరేక విధానాలమీద భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి పోరాటాలు ఆమేరకు సాగిస్తామన్నారు. నెల్లూరు జిల్లాలో ఇటీవల కొంతమంది గిరిజనులను అన్యాయంగా కొందరు కార్పోరేట్ ఉద్యోగులుగా దొంగపత్రాలు సృష్టించి వాడుకున్నారన్నారు. మూడు, నాలుగు తరగతులు కూడా చదువుకోని వారిని కార్పోరేట్ ఉద్యోగులుగా సృష్టించి వారిపేర్లతో రుణాలు తీసుకున్నారని, బ్యాంకుల వారు ఆ గిరిజనులపై రుణాలు చెల్లించాలంటూ వత్తిడి చేస్తుండడం విచారకరమన్నారు. ఈ వత్తిళ్ళను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈవిషయంలో జిల్లా పోలీసు యంత్రాంగం తక్షణం చొరవతీసుకొని తగు విచారణ జరిపి అసలు దోషులను శిక్షించాలని, గిరిజనులను రక్షించాలని అంకయ్య కోరారు. అక్షరజ్ఞానం లేని గిరిజనులను రుణాలిప్పిస్తామంటూ దొంగమాటలు చెప్పి వారిపేర్లతో దాదాపు 20కోట్ల రూపాయల రుణాలు పొందిన వారిని గుర్తించి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

## నియోజకవర్గ కార్యదర్శిగా యామాలమధు

ఈసభలో ఆత్మకూరు నియోజకవర్గ సిపిఐ సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ కార్యదర్శిగా యామాల మధును ఎన్నుకున్నారు. సమితి సభ్యులుగా జంగం నాగరాజు, బి.హజరత్తయ్య, రమణమ్మ, ఉమా, పెంచలయ్య, సుబ్బరాయుడు, నరశింహులు, మాలకొండయ్య, రమణయ్య, కొండమ్మ, సురేష్ తదితరులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి పోకూరి మాలకొండయ్య, గిరిజనుల రాష్ట్ర సంక్షేమసంఘ నాయకుడు బిఎల్‌శేఖర్, పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులకు, బాలింతలకు ఆరోగ్యం పట్ల అవగాహన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామం లో బుధవారం నాడు సౌత్ మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కలుజల మిట్ట ఎస్టీ కాలనీ నందు గర్భవతులకు, బాలింతలకు, యుక్త వయస్సు పిల్లలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ టి.పోలయ్య అధ్యక్షతన, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం బి.అశోక్ మాట్లాడుతూ.. వ్యాధి నిరోధక టీకాల యొక్క ప్రాముఖ్యత, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పౌష్టికాహారం, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చిన్న పిల్లలలో అతిసార నివారణ గురించి యుక్త వయసులో ఉన్న ఆడపిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పెళ్లి వయస్సు ఆడపిల్లలకు 18 సంవత్సరాల నిండిన తర్వాత, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే పెళ్లి చేయవలెనని తెలియజేయడం జరిగింది.అలాగే వ్యాధుల నివారణకు వ్యాధినిరోధక టీకాలు ఖచ్చితంగా వేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పి.సుబ్బమ్మ, కె.ప్రియ, ఆశ కార్యకర్త జ్యోతి, అంగన్వాడి టీచర్ సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఉపకులపతి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వ విద్యాలయంలో పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యం లో, బుధవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు పరీక్షల కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.కాకుటూరులోని వీఎస్‌యూ కళాశాల పరీక్ష కేంద్రానికి చేరుకున్న ఆయన, విద్యార్థుల హాల్ టికెట్లు పరిశీలించడంతో పాటు, కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన వసతుల గురించి విద్యార్థులను, సిబ్బందిని వేరువేరుగా అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరీక్షల సజావుగా నిర్వహణకు తీసుకుంటున్న చర్యలపై ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ ఆచార్య సిహెచ్ విజయ వివరించారని తెలిపారు. పరీక్షా కేంద్రంలో శాంతియుత వాతావరణం ఉండేలా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఉపకులపతి వెల్లడించారు.

## పంటల సాగులో మెలకువలు పాటించాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంటల సాగులో రైతులు మెలకువలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. ఆయన బుధవారం మండలంలోని బండగానిపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సాగులోని జొన్న పంటను పరిశీలించారు. రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించాలన్నారు. ప్రభుత్వం అందించే వ్యవసాయ రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారుకార్యక్రమంలో వీఏఏ మేడం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చిన్నబాబు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీకేంద్రానికి వాటర్‌క్యాన్ బహూకరణ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి1 అంగన్‌వాడీ కేంద్రానికి షేక్ గౌస్‌బాషా-సఫియాసల్మా దంపతులు ఒక వాటర్‌క్యాన్‌ను బహూకరించారు. ఈ అంగన్‌వాడీకేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య పొందిన చిన్నారి షేక్ రోషన్ జన్మదినోత్సవం సందర్భంగా ఆమె తల్లిదండ్రులు గౌస్‌బాషా, సఫియాసల్లామ దంపతులు వాటర్ క్యాన్‌ను విరాళంగా సమకూర్చి అంగన్‌వాడీ కార్యకర్త షేక్ షకీలాకు అందజేశారు. వారికి షకీలా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీకేంద్ర సహాయకురాలు విజయమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రసన్నని పరామర్శించిన మైపాడు ప్రజలు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇటీవల మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై వేమిరెడ్డి దంపతుల ముఖ్య అనుచరులు తెలుగుదేశం పార్టీ గూండాలు చేసిన దాడిలో నల్లపరెడ్డి ఇల్లు మొత్తం ధ్వంసం అవడంతో ఇందుకూరుపేట మండలంలోని మైపాడు సర్పంచ్ సంగం వెంకయ్య, వైసీపీ నాయకులు నరేష్ విజయ్ శివ వెంకటేష్, ప్రతాప్ ప్రేమ్‌కుమార్ మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిని పరామర్శించి ఆయనకు సంఘీభావం తెలియజేశారు.

# పేదరిక నిర్మూలనకు పీ4లో భాగస్వాములు కండి : కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర విజన్‌ఏ 2047 లక్ష్యసాధనలో భాగంగా పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) కార్యక్రమంలో సంపన్న కుటుంబాలకు చెందిన వారు భాగస్వాములు కావాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆకాంక్షించారు. పి4 కార్యక్రమం అమలులో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ఎన్జీవోల నిర్వహకులతో ప్రత్యేక సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా పి4 కార్యక్రమ అవగాహనకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన బ్రోచర్లను ఎన్జీవోలతో కలిసి కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ నందన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు స్వర్ణాంధ్ర విజన్ 2047 క్రింద రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా 10 మార్గదర్శక సూత్రాలు పెట్టుకుందని తెలియజేశారు. వాటిలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, బలహీన కుటుంబాల కోసం బలమైన సంక్షేమ వ్యవస్థ ద్వారా మద్దతు ఇవ్వడం, వెనకబడిన వర్గాల వారికి సంపన్నులు సాధికారతను కల్పించే పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడం అని వివరించారు. జీరో పావర్టి – పి4 విధానం ద్వారా 2029 నాటికి సంపన్నులను (మార్గదర్శి), వెనుకబడిన వారిని (బంగారు కుటుంబాలు) పేదరికం నుండి నిర్మాణాత్మకమైన, విస్తరింప చేయదగ్గ నమూనా ద్వారా అభివృద్ధి చేయాలని సూచించారు. వివిధ రూపాల్లో సహాయం అందించనున్న మార్గదర్శికి, బంగారు కుటుంబానికి మధ్య




ప్రభుత్వం సంధానకర్తగా నిలిచి చిన్న వ్యాపారాలకు ఆర్థిక చేయూత, విద్యార్థులకు కెరియర్ కౌన్సిలింగ్, ప్రొఫెషనల్ నెట్వర్క్ లకు అనుసంధానం చేయడం, సాంకేతిక అక్షరాస్యత కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, సూక్ష్మ సాగునీటి పారుదలను అందించడం, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం, విద్యార్థులకు స్కాలర్షిప్ కల్పించడం, వైద్య చికిత్సలకు నిధులు సమకూర్చడం, అనాధాశ్రమాలకు అభ్యాస సాధనాలను సమకూర్చడం తదితర కార్యక్రమాలను నిర్వహించనుందని కమిషనర్ ప్రకటించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని వారందరూ మార్గదర్శకులుగా ముందుకు వచ్చి బంగారు కుటుంబాల భవిష్యత్తును తీర్చిదిద్దారని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, వివిధ ఎన్జీవోలకు చెందిన ప్రతినిధులు, మార్గదర్శిలు, స్వర్ణాంధ్ర విజన్ సిటీ, రూరల్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

# హరిహర వీరమల్లు సినిమా గ్రాండ్ సక్సెస్ కావాలి



- జనసేన పార్టీ నేత నూనె మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో 101 టెంకాయలు కొట్టి కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా సూపర్ హిట్ అవుతుందని జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ మంగళవారం నెల్లూరు బివి నగర్‌లోని కృష్ణ మందిరంలో101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హర హర వీరమల్లు ట్రైలర్ విడుదలైంది అన్నారు. దీనిని చూసిన పవన్ కళ్యాణ్ అభిమానుల సంతోషానికి అవధులు లేవని పేర్కొన్నారు. చాలా రోజుల తర్వాత పవన్ కళ్యాణ్ సినిమా రావడంతో అభిమానుల్లో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. ట్రైలర్ చూసిన ప్రతి ఒక్కరు మదిలో హరిహర వీరమల్లు సినిమా గ్రాండ్ సక్సెస్ అవుతుందన్న అభిప్రాయం ప్రతి ఒక్కరు నెలకొందన్నారు. గొప్ప సందేశాత్మక సినిమా తీయాలంటే అది పవన్ కళ్యాణ్ కే సాధ్యమని అన్నారు. అటు రాష్ట్ర అభివృద్ధి కోసం, ఇటు సినీ అభిమానుల కోసం పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని నూనె మల్లికార్జున యాదవ్ కితాబిచ్చారు. పవన్ కళ్యాణ్ లాంటి నటులు రాష్ట్రంలో ఉండడం అభినందనీయమన్నారు. ఆయన మరింతగా భవిష్యత్తులో ఎదగాలని నూనె మల్లికార్జున యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు. గునుకుల కిషోర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందర్ రామిరెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, పావుజని చంద్ర శేఖర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, వై.రవికుమార్, సుధా మాధవ్, పి.శ్రీకాంత్, సురేష్, పి.శ్రావణ, పిల్లెల సురేంద్ర, జమీర్ ఆఫీస్ ఇంచార్జ్, డి.వేంకటేశ్వర రావు, ప్రశాంత్, వీర మహిళలు నందిని, లక్ష్మి, బేబి అనూష, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో మాస శివరాత్రి వేడుక



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేట లోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు బుధవారం మాస శివరాత్రి సందర్భంగా దేవస్థానం నందు రాత్రి చిన్న రథము ఉత్సవంపై శ్రీ స్వామి అమ్మవార్ల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు భక్తులు విశేషంగా తరలి వచ్చారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారని కార్యనిర్వ హణాధికారి శ్రీ అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## నేడు పార్లపల్లికి ఎమ్మెల్యే సోమిరెడ్డి రాక



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలంలోని పార్లపల్లిలో గురువారం జరగనున్న సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సోమిరెడ్డి శృతిరెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# 'డ్రగ్ ఫ్రీ' జిల్లాగా మార్చడమే ధ్యేయంగా అవగాహన

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** మాదకద్రవ్యాలకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని. సరదాగా మొదలయ్యే ఈ అలవాటు.. చివరికి వారు ఈ వ్యసనానికి బానిస అవుతున్నారని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ దామోదర్ బుధవారం తెలియజేశారు. ఆయన ఆదేశాలతో అదనపు ఎస్పి సౌజన్య సూచనల మేరకు జిల్లాను 'డ్రగ్ ఫ్రీ' జిల్లాగా మార్చడమే ధ్యేయంగా జిల్లా పోలీసులను ఆదేశించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 988 ఈగల్ క్లబ్ ఏర్పాటు చేయడంతో పాటు రైల్వే, ఎక్సైజ్, డ్రగ్స్ విభాగాల సమన్వయంతో 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదంతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా 24 డ్రోన్లతో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు.. ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడితే అటువంటి వారిని రిహాబిటేషన్ సెంటర్లకు తరలించి అదేవిధంగా జిల్లాలో ఉన్న 2 డి అడిక్షన్ సెంటర్ల ద్వారా వారికి కౌన్సిలింగ్ ఇప్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నెల్లూరు పోలీసులు విస్తృతంగా స్కూల్స్, కళాశాలలో, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు, శారీరక, మానసిక ఆరోగ్యం పై వచ్చే ప్రభావం, నేరచరిత్ర పై పడే ప్రభావాలు వంటి అంశాలపై విద్యార్థులకు విస్తృతంగా వారు అవగాహన కల్పిస్తున్నారు. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా తో పాటు వాడకం కూడా నేరమని, వాటిని వినియోగించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారని వారు తెలియజేశారు. అంతేకాకుండా




ఈగల్ క్లబ్స్ కార్యకలాపాలు, ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే కాలేజీ ప్రాంగణంలో పొగాకు ఉత్పత్తుల వినియోగం నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కాలేజీ యాజమాన్యానికి వారు సూచించారు. విద్యార్థులలో మాదకద్రవ్యాల పై అవగాహన పెంచడం, బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని వారు తెలిపారు. అనంతరం 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని విద్యార్థుల అందరి చేత చెప్పించి, ప్లకార్డులతో ప్రదర్శన చేయించారు. ఈ సందర్భంగా ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, డ్రగ్స్ అమ్మిన, వినియోగించే వారి గురించి డైల్ 112 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు ఎప్పుడైనా ఫిర్యాదు చేయవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నెల్లూరు పోలీస్ వారు తెలియజేశారు.

## కాసాకు శుభాకాంక్షలు తెలిపిన మిడతల



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జిల్లా నూతన బీజేపీ కార్యవర్గంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కాసా శ్రీనివాసులును బుధవారం బుచ్చిలోని ఆయన నివాసంకు వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు మిడతల రమేష్ నిరంతరం పార్టీ కార్యమాలు నిర్వహిస్తుఅందరికి అందుబాటులో ఉండే శ్రీనివాసులు భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నీల్లి శెట్టి లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.